క్లుప్తంగా

నేడు సతివాడమ్మ పరస


సతివాడమ్మ తల్లి

పెందుర్తి: గొరపల్లిలో కొలువైన ఏడు గ్రామాల ఇలవేల్పు సతివాడమ్మ తల్లి పరస శుక్రవారం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. సాయంత్రం తప్పెటగుళ్లు, కోలాటాలు, భజనలు ఉంటాయని చెప్పారు.

అభయాంజనేయస్వామి ఆలయానికి మైక్‌సెట్ వితరణ


మైక్‌సెట్ అందిస్తున్న దాతలు

పరవాడ: ముత్యాలమ్మపాలెం శివారు హనుమాన్ నగర్‌లో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయానికి పెదగంట్యాడ మండలం గంగవరం దరి దిబ్బపాలెం గ్రామానికి చెందిన వాడమెదల సింహాద్రి దంపతులు రూ.26 వేలతో సమకూర్చికున్న మైక్‌సెట్‌ను బహూకరించారు. ఆలయ కమిటి ప్రతినిధులకు గురువారం దానిని అందజేశారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు లాలం అప్పలనాయుడు, సమ్మోంగి సోమేశ్వరరావు, ఓలిశెట్టి అప్పలరాజు, ఈరుగుల లక్ష్మీ ప్రసాద్, కె.అప్పలనాయుడు, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.25వేలు విరాళం


కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న బోకం స్వామినాయుడు తదితరులు

సబ్బవరం: మండలంలోని రాయపుర అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బోకం శ్రీనివాస్ రూ.25 వేలు విరాళం అందించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న స్వామివారి ఆలయం వద్ద ఆయన సోదరుడు, తవ్వవానిపాలెం సర్పంచ్ బోకం స్వామి నాయుడు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందజేశారు. సర్పంచ్ పిల్లల అప్పలనాయుడు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంగ ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పిల్లల ముసలయ్య, పల్ల రామారావు, నెక్కెళ్ళ అచ్చిబాబు, పాల సొసైటీ మాజీ అధ్యక్షుడు కోన రాముడు, తవ్వవానిపాలెం ఉప సర్పంచ్ వనం దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు నివాళి

పెందుర్తి: దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా గురువారం పెందుర్తి కూడలి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పూలమాల వేసి నివాళి అర్పించారు. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు. 97వ వార్డు చినముషిడివాడలో కార్పొరేటర్ శానాపతి వసంత, టీడీపీ నేత శానాపతి శంకర్రావు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించారు.

పరవాడ: గ్రామంలోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాధరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు వియ్యపు చిన్న, నాయకులు పాల్గొన్నారు.

1071వ రోజుకు ఉక్కు' రిలే దీక్షలు

కూర్మన్నపాలెం: కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1071వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరంలో ప్లాంట్‌లోని పలు విభాగాలకు చెందిన కార్మికులతో పాటు ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు కూర్చొని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
పెందుర్తి
9885181097
సాక్షి

అన్నదాతలకు 'భరోసా'




వెన్నలపాలెంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

- చేరువలోనే విత్తనాలు, ఎరువులు
- రాయితీపై యంత్ర పరికరాలు
- రైతు భరోసా కేంద్రాల్లో సేవలపై హర్షాతిరేకాలు

మండలంలో రైతులు	రైతు భరోసా కేంద్రాలు
5400	12
ప్రభుత్వ నిధులు : రూ.2.87 కోట్లు	

నాడు
గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులకు 12 కిలోమీటర్ల దూరంలోని పరవాడలోని మండల వ్యవసాయ కేంద్రంపై ఆధారపడేవారు. ఎరువులు, విత్తనాలు పొంది వాటిని ఇళ్లకు చేర్చడానికి రైతులు అనేక వ్యయ ప్రయాసలకు లోనయ్యేవారు.

నేడు
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రైతుల కష్టాలు గట్టెక్కాయి. సొంత గ్రామాల్లోనే రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచింది. అందుకు అవసరమైన రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగానికి అనునిత్యం అందుబాటులో ఉండేలా సిబ్బందిని నియమించి, జగనన్న ప్రభుత్వం రైతన్నకు అండగా నిలిచింది.

పరవాడ: అన్నదాతలకు నిరంతరం అందుబాటులో ఉండేలా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలపై ప్రశంసల జల్లు కురుస్తోంది. కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 5,400 మంది రైతులకు అవసరమైన 12 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.87 కోట్లను మంజూరు చేసింది. ఒక్కొక్క రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి రూ.23.94 లక్షలు కేటాయించింది.

- తానాం, ముత్యాలమ్మపాలెం, వాడచీపురుపల్లి, వెన్నలపాలెం, నాయుడుపాలెం, రావాడ, భర్నికం, కలపాక, గొర్లివానిపాలెం, పరవాడ, పెదముషిడివాడ, కన్నూరు గ్రామాల్లో ఆర్‌బీకేల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.
- వెన్నలపాలెంలో రూ.21.08 లక్షల వ్యయంతో చేపట్టిన ఆర్‌బీకే నిర్మాణం పూర్తి చేసుకుంది. భవనం ఉపయోగంలోకి వచ్చింది. తద్వారా రైతులు సేవలు పొందుతున్నారు.
- నాయుడుపాలెంలో ఆర్‌బీకే భవనం నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. మిగిలిన గ్రామాల్లో ఆర్‌బీకే భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. త్వరలోనే రైతన్నలకు అందుబాటులోకి రానున్నాయి.


రైతులకు విత్తనాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

- మండలంలో 6,111 ఎకరాలు సాగు విస్తీర్ణం కాగా అందులో 476 ఎకరాల్లో వరి సాగవుతోంది. వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు ఏడుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.
- రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నారు. 9 గంటల పాటు వ్యవసాయ పంటలకు ఉచితంగా కరెంటు అందిస్తున్నారు. పంటల బీమాను చెల్లిస్తూ వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్‌ను రద్దు చేసింది.
- ఈ క్రాప్ నమోదు, ఉచిత పంటల బీమా అమల్లోకి తీసుకువచ్చింది. కస్టమ్స్ హైరింగ్ సెంటర్ల ద్వారా రైతులకు రూ.15 లక్షల విలువైన యంత్ర పరికరాలను 40 శాతం రాయితీపై అందిస్తోంది. యంత్ర పరికరాలను గ్రూపులో అద్దె ప్రాతిపదికన రైతులందరు ఉపయోగించుకొనే వీలు కల్పించింది.


నాయుడుపాలెంలో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం

రైతులకు అందుబాటులో ప్రభుత్వ సేవలు



ప్రభుత్వం అమలు చేస్తున్న రాయితీలు రైతులకు అందే విధంగా కృషి చేస్తున్నాం. ట్రాక్టర్లు, ఆధునిక యంత్రాలు, పరికరాలను రాయితీపై అందిస్తున్నాం. పంటల సీజన్‌లో విత్తనాలు, ఎరువులు అందించడానికి కృషి జరుగుతోంది. ఆర్‌బీకేలు అన్నదాతలకు ఓ వరం.

– సీహెచ్.చంద్రావతి, వ్యవసాయాధికారి, పరవాడ

ఆర్బీకే ద్వారా అన్ని రాయితీలు పొందుతున్నా..



నాకున్న మూడెకరాల్లో వరి పంటతో పాటు కాయగూరల పంటలు పండిస్తున్నాను. వరి సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు రాయితీపై పొందుతున్నాను. సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగించే పొటాష్ లిక్విడ్ ఆర్‌బీకేలో తక్కువ ధరకే వస్తోంది. బయట రూ.1500కు లభించే ఈ లిక్విడ్‌ను ఆర్‌బీకేలో రూ.500 కే పొందుతున్నాను. ఎరువులు బయట మార్కెట్ కంటే రైతు భరోసా కేంద్రంలో రూ.100 తక్కువకు వస్తున్నాయి. రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందాయి.

– గెద్దం రమణ, రైతు, పరవాడ

జగన్‌బాబుకు రుణపడి ఉంటాం



వెన్నలపాలెంలో నాకున్న 2.63 భూమిలో కాయగూరలు సాగు చేస్తున్నాను. వంగ తోటతో పాటు ఇతర కాయగూరలను సాగు చేస్తున్నాను. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా సొమ్మును వ్యవసాయ పంటలకు పెట్టుబడిగా పెట్టి కాయగూరల పంటలను సాగు చేస్తున్నాను. కాయగూరల పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు కేంద్రాల ద్వారా రాయితీపై అందుతున్నాయి. రైతు కష్టం తెలిసిన జగన్‌బాబుకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– పైల జ్ఞానావతి, రైతు, వెన్నలపాలెం

హోరాహోరీగా ఖోఖో మండల స్థాయి పోటీలు


రెండు జట్ల మధ్య టాస్ వేస్తున్న పోటీల నిర్వాహకులు


ఫైనల్ మ్యాచ్‌లో హోరాహోరీగా తలపడుతున్న నాయుడుపాలెం, పెదముషిడివాడ జట్లు

అగనంపూడి: ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాల్లో భాగంగా పరవాడ మండల స్థాయి ఖోఖో పోటీలు 79వ వార్డు లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండలంలోని అన్ని సచివాలయాల నుంచి పురుషులు, మహిళల జట్లు ఈ పోటీల్లో తలపడ్డాయి. పరవాడ మండల అభివృద్ధి అధికారి హేమసుందరరావు, ఎంఈవోలు సాయి శైలజ, దివాకర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో నువ్వా నేనా అన్నట్లు క్రీడాకారులు తలపడ్డారు. పురుషుల పోటీల్లో నాయుడుపాలెం జట్టు పెదముషిడివాడ జట్టుపై విజయం సాధించి నియోజకవర్గ పోటీలకు అర్హత సాధించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అనకాపల్లి కార్యదర్శి ఎం.వి.నాగేశ్వరరావు, ఆడుదాం ఆంధ్రా పరవాడ మండల కో–ఆర్డినేటర్ లోవరాజు పర్యవేక్షణలో నిర్వహించిన పోటీలను ఫిజికల్ డైరెక్టర్లు బి.అన్నాజీరావు, తులసీ సత్యవతి, ఎస్.వి.రమణ, శ్రీదేవి, శ్రీలక్ష్మి, షమాభాను, దేవి, అమ్మాజీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ, గ్రామ సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి


సామాజిక న్యాయ మహాశిల్పం బ్యానర్‌ను ప్రదర్శిస్తున్న నాయకులు

సబ్బవరం: విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం, అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణకు ఉత్తరాంధ్ర నుంచి అధిక సంఖ్యలో అభిమానులు తరలి రావాలని ఉత్తరాంధ్ర దళిత బహుజన సేన అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఐడీ బాబు పిలుపునిచ్చారు. స్మృతివనంతో పాటు 125 అడుగుల ఎత్తయిన అంబేడ్కర్ మహాశిల్పాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించడం మహోన్నత ఘట్టమన్నారు. అంబేడ్కర్ సిద్ధాంతాలను, భావజాలాన్ని తన తండ్రి వైఎస్సార్ నుంచి అలవరచుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయాన్ని పాటిస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు బడుగు, బలహీన వర్గాలకు చేరేలా.. అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమానికి అంబేడ్కర్ వాదులు, బహుజన వాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

- విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని మండల ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.ఎ.స్వామి కోరారు.

20న జీడిమామిడితోట ఫలసాయానికి వేలం

సబ్బవరం: మండలంలోని లింగాల తిరుగుడులో శ్రీసోమలింగేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన జీడిమామిడి తోట ఫలసాయం అనుభవించేందుకు ఈ నెల 20న బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.ఆదినారాయణ ప్రకటనలో తెలిపారు. సర్వే నెంబర్ 79లోని 3.50 ఎకరాల విస్తీర్ణంలోని తోట ఫలసాయాన్ని ఒక సంవత్సర కాలానికి గాను అనుభవించేందుకు దేవాలయం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు వేలంపాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు రూ.5 వేలు ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొవచ్చని తెలిపారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారు పాట మొత్తంలో సగభాగం చెల్లించి రసీదు పొంది, హక్కులను పొందవచ్చని తెలియజేశారు.

కోడిపందేలు ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

సబ్బవరం: మండలంలోని గుల్లేపల్లి, మొగలిపురం గ్రామ శివార్లలో కోడి పందేలు అడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ పి.రమణ తెలిపారు. ఎస్ఐ లక్ష్మీనారాయణ ఆయా గ్రామాల్లో తన సిబ్బందితో దాడి చేసి, వారి నుంచి 4 పందెం కోళ్లు, రూ.750 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. పట్టుబడిన వారిని కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

పోలీసుల అదుపులో జూదరులు

సబ్బవరం: మండలంలోని అమృతపురం గ్రామ శివార్లలో పేకాట అడుతూ పట్టుబడిన 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ పెన్నింటి రమణ గురువారం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు బుధవారం రాత్రి ఎస్ఐ సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి నిర్వహించిన దాడుల్లో పట్టుబడిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.2,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి, కోర్టుకు తరలిస్తున్నట్లు చెప్పారు.

సింహగిరిపై 'స్వచ్ఛ తీర్థ'


సింహగిరిపై శుభ్రం చేయిస్తున్న ఉద్యోగి

సింహాచలం: సింహగిరిపై గురువారం స్వచ్ఛ తీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్యలో శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేవాలయాల్లో ఈ నెల 14 నుంచి 21 వరకు స్వచ్ఛ తీర్థ కార్యక్రమం నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో సింహగిరిపై ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ దక్షిణ రాజగోపురం వద్ద ఉన్న చెత్తను తొలగించారు. దేవస్థానం ఉద్యోగి లంక సూరిబాబు, శానిటేషన్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సింహాచలేశునికి స్వర్ణ పుష్పార్చన

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం


స్వర్ణపుష్పాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకుడు, అధికారులు


స్వర్ణపుష్పాలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి స్వర్ణపుష్పార్చన కనులపండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను శోభాయమానంగా అలంకరించి, కల్యాణమండపంలో వేదికపై కొలువు దీర్చారు. 108 స్వర్ణసంపెంగ పుష్పాలతో స్వామికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. నీరాజనం సమర్పించారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ప్రధానార్చకుడు ఇరగవరపు రమణాచార్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేత్రపర్వం.. నిత్యకల్యాణం

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం ఉదయం 9.30గంటల నుంచి నిత్యకల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను ఆలయ కల్యాణమండపంలో వేదికపై కొలువుదీర్చి కమనీయంగా కల్యాణం జరిపించారు. అర్చకులు టి.పి. రాజీవ్‌లోచన్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు.


నిత్యకల్యాణంలో మాంగల్యధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

ఎన్‌బీఈఎం బృందం సందర్శన

ఎన్టీపీసీ సీఎస్సార్ కార్యక్రమాల పరిశీలన


వెన్నలపాలెంలో సింహాద్రి సామాజిక భవనాన్ని సందర్శించిన ఎన్‌బీఈఎం బృందం

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్సార్ విభాగం పరవాడ మండలంలో అమలు చేస్తున్న సామాజిక కార్యక్రమాలపై ఎన్టీపీసీ బిజినెస్ ఎక్సలెన్స్ మోడల్ (ఎన్‌బీఈఎం) బృంద ప్రతినిధి డి.కె.కుమ్‌దమ్ సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్సార్ విభాగం ద్వారా మండలంలో అమలు జరుగుతున్న సామాజిక కార్యక్రమాలను సీఎస్సార్ అధికారులతో కలిసి బృంద సభ్యులు గురువారం సందర్శించారు. వాడచీపురుపల్లి శివారు పోలిరెడ్డిపాలెం, వెన్నలపాలెం, నాయుడుపాలెం శివారు రాముడు గారి గ్రామం, వాడచీపురుపల్లి గ్రామాల్లో సీఎస్సార్ విభాగం ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎన్‌బీఈఎం బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్సార్ ప్రతినిధి కె.ప్రకాశరావు చెప్పారు. వెన్నలపాలెం సామాజిక భవనాన్ని సందర్శించిన సందర్భంగా సామాజిక భవనం అభివృద్ధికి నిధులు కేటాయించాలని సర్పంచ్ వెన్నల అప్పారావు అధికారులను కోరారు. పర్యటనలో ఎన్‌బీఈఎం బృంద ప్రతినిధి సందీప్ కోవిలి, సీఎస్సార్ విభాగం ప్రతినిధి శివప్రతాప్‌సింగ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.


గొర్రె దొంగతనం కేసులో ముగ్గురిపై కేసు

ఉక్కునగరం: గొర్రె దొంగతనం చేసిన కేసులో స్టీల్ ప్లాంట్ పోలీసులు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలివి.. పరవాడ సమీప దేశపాత్రునిపాలేనికి చెందిన ఉరుకూటి పైడిరాజు కొన్ని గొర్రెలను మేపేందుకు గురువారం టౌన్‌షిప్ లోని సెక్టార్–9కు తీసుకువచ్చాడు. సాయంత్రం గొర్రెల మందలోని ఒక గొర్రె కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెదికారు. అనుమానం వచ్చి అదే సెక్టార్‌లోని 315బీ క్వార్టర్‌లోకి వెళ్లి చూడగా అక్కడ గొర్రె పీక కోసి ఉంది. దీంతో పైడిరాజు తమ గొర్రెను స్టీల్‌ప్లాంట్ ఫోర్‌మన్ కొయ్యూరు గోపీకృష్ణ, డిప్యూటీ మేనేజర్ ఎం.రమేష్‌కుమార్, కాంట్రాక్ట్ కార్మికుడు జి.శంకర్ నాయక్ అపహరించి చంపివేశారని స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ వి.శ్రీనివాసరావు క్వార్టర్‌కు వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు. గొర్రెను పోస్టుమార్టంకు పంపనున్నామని సీఐ తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెందుర్తి
9912222753
Office mail : sakshiadvtvsp@gmail.com

గైరమ్మ జాతరకు వేళాయె

- రేపే వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల మహోత్సవం


వేల్పులవీధి ఆలయంలో గౌరీ పరమేశ్వరులు

అనకాపల్లి : పట్టణంలో వేల్పులవీధిలో సుమారుగా 170 ఏళ్లక్రితం వేల్పులవారి స్వగృహంలో గౌరమ్మ వెలిసింది. స్వర్గీయ కొమ్మాన నర్సింగరావు భార్య పార్వతమ్మ మృతి చెందింది. తన భార్యపై అభిమానంతో కొంత స్థలంలో అమ్మవారి ఆలయాన్ని నిర్మించాలని భావించారు. ఈ మేరకు 1920లో ఓ పాకలో గౌరమ్మను ప్రతిష్టించారు. వేల్పుల నూకాలమ్మ కుటుంబం అమ్మవారిని నిత్యం పూజించేది. జనవరి మొదటి వారంలో వేల్పులవీధి కుటుంబీకులు అమ్మవారి ఉత్సవాన్ని నిర్వహించేవారు. అయితే అప్పట్లో జనం ఎక్కువగా వచ్చేవారు కాదు.. అంతా సంక్రాంతి సంబరాలు వచ్చిపోయే బంధువుల సందడిలో ఉండిపోయేవారు. అప్పటి నుంచి అమ్మవారి ఉత్సవం వేల్పులవీధికే పరిమితం కాకూడదని వీధిపెద్దలు స్వర్గీయ రౌతు ఆదినారాయణ, బోయిన రమణ మరికొందరు భావిస్తూ జనవరి మూడో శనివారం ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

ఉత్సవానికి మరిన్ని సొబగులు..

1983 తర్వాత ఉత్సవంలో కొద్ది మార్పులు చోటుచేసుకున్నాయి. రౌతు ఆదినారాయణ మరికొంతమంది సాయంతో సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. ప్రస్తుతం 30 రకాల నేల వేషాలు, 20 స్టేజీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుత తరుణంలో సాంస్కృతిక కార్యక్రమాల సంఖ్య పెంచుతూ వచ్చారు.

అమ్మవారి ఊరేగింపు...

అమ్మవారి ఊరేగింపు మొదట్లో వేల్పులవీధిలో మాత్రమే జరిపేవారు. ప్రస్తుతం మూడురోజుల పాటు నిర్వహిస్తూ వస్తున్నారు. శనివారం ఉదయం నుంచి పట్టణవీధులగుండా ఊరేగింపు సోమవారం తెల్లవారుజాము వరకు కొనసాగిస్తూ స్థానిక శారదానదిలో నిమజ్జనం చేస్తారు. ఈ ఉత్సవానికి సుమారు 3 నుంచి 4లక్షల మంది భక్తులు హాజరు కానున్నట్లు ఉత్సవ నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.